# <u>ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశమును చర్చించుటకుగాను **దీ.17-02-2024 శనివారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c,
విజయవాడ, తేది: 09-02-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/548 - విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు 2023-24వ సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2024-25 సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడి కౌన్సిల్ వారి ఆమోదం కొరకు సమర్పించడమైనది.

కావున, 2023-24 సంవత్సరమునకు సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2024-25వ సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచిన ముసాయిదా ప్రియాంబుల్ ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.B19-117168/2023)

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
డిప్యూటీ మేయరు గారులకు.
గౌరవ మేయరు గారికి,

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**దీ.17-02-2024 శనివారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సర్వ సభ్య ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానము**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,**<br>మేయరు మరియు సభాధ్యక్షులు. | 27) | శ్రీమతి బలసాని మణిమ్మ |
| 2) | **శ్రీమతి బెల్లం దుర్గ,**<br>డిప్యూటీ మేయరు. | 28) | శ్రీ మండేపూడి ఛటర్జీ |
| 3) | **శ్రీమతి అవుతు శ్రీశైలజ,**<br>డిప్యూటీ మేయరు. | 29) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ |
| 4) | శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి | 30) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 5) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 31) | శ్రీ ఎమ్ డి. ఇర్ఫాన్ |
| 6) | శ్రీ కలపాల అంబేద్కర్ | 32) | శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి |
| 7) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 33) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 8) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 34) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 9) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 35) | కుమారి మైలవరపు మాధురీ లావణ్య |
| 10) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 36) | శ్రీమతి గోదావరి గంగ |
| 11) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 37) | శ్రీమతి అత్తులూరి ఆదిలక్ష్మి |
| 12) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 38) | శ్రీ బుల్లా విజయ కుమార్ |
| 13) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 39) | శ్రీ బోయి సత్యబాబు |
| 14) | శ్రీ వెంకట సత్యనారాయణ | 40) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 15) | శ్రీమతి మహమ్మద్ రెహనా నాహిద్ | 41) | శ్రీ మహాదేవు అప్పాజీరావు |
| 16) | శ్రీమతి పుప్పాల నరస కుమారి | 42) | శ్రీమతి ఇసరపు దేవి |
| 17) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 43) | శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా |
| 18) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 44) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 19) | శ్రీమతి కుక్కల అనిత | 45) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 20) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | 46) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 21) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | 47) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 22) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | | **కో-ఆప్టెడ్ సభ్యులు:** |
| 23) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి | 1) | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 24) | శ్రీమతి పెనుమత్స శిరీష | 2) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 25) | శ్రీ చన్నగిరి రామమోహన రావు | 3) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 26) | శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి | 4) | శ్రీమతి జి.సుభాషిణి |

**ఎక్స్ - ఆఫిషియో సభ్యులు:**

| | |
|---|---|
| 1) | శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గపు శాసన సభ్యులు. |
| 2) | శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మధ్య నియోజక వర్గపు శాసన సభ్యులు. |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

**<u>ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు</u> <u>తీర్మానము నెం.548 :</u>**

ది.02-02-2024వ తేదీన విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశములో ఆమోదించిన 254వ తీర్మానము ననుసరించి సాధారణ నిధులు 2023-2024వ సంవత్సరమునకు సంబంధించి రెవెన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2024-2025వ సంవత్సరమునకు సంబంధించిన రెవెన్యూ ఆదాయములు, రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడిన డ్రాఫ్ట్ బడ్జెట్ పుస్తకములోని మొత్తము పేజీలలో గల అంశములన్నియూ యధాతధముగా ఆమోదించటమైనది.

**<u>పై అంశము నందు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోటు" లను రికార్డు చేయవలసినదిగా కోరియున్నారు:</u>**

**<u>డిసెంట్ నోటు – 1:</u>**

కౌన్సిల్ ప్రతిపాదన 1/548 అంశమునకు ఈ క్రింద పేర్కొన్న విధముగా 2024-25 బడ్జెట్ అంచనాలు రెవెన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఖర్చులు అంచనాలు సవరించవలసినదిగా తీర్మానించడమైనది.

| **వ. నెం.** | **పేజీ నెం.** | **ప్రతిపాదన పద్దుల అంశం** | **రెవెన్యూ ఖర్చులు 2024-25 బడ్జెట్ లో అంచనా విలువలు** | **సవరించి పెంచవలసిన రెవెన్యూ ఖర్చులు బడ్జెట్ అంచనాలు** | **మొత్తం బడ్జెట్ అంచనాలు విలువలు 2024-25** |
|---|---|---|---|---|---|
| 01 | 14 | STP ల నిర్వహణ ఖర్చులు | 4,00,00,000 | 1,00,00,000 | 5,00,00,000 |
| 02 | 15 | ఆసుపత్రుల నిర్వహణ | 2,00,000 | 25,00,000 | 27,00,000 |
| 03 | 15 | తారు రోడ్ల నిర్వహణ | 7,50,00,000 | 2,00,00,000 | 9,50,00,000 |
| 04 | 16 | వీధి దీపముల నిర్వహణ | 5,00,00,000 | 1,00,00,000 | 6,00,00,000 |
| 05 | 17 | గాంధీ హిల్ మరియు కొండప్రాంతము నిర్వహణ ఖర్చులు | 9,00,00,000 | 3,00,00,000 | 12,00,00,000 |
| 06 | 17 | స్కూల్ బిల్డింగ్స్ నిర్వహణ | 15,00,000 | 25,00,000 | 40,00,000 |
| మొత్తం సవరించి పెంచిన అంచనాలు: | | | | 7,50,00,000 | |

| వ. నెం. | పేజీ నెం. | ప్రతిపాదన పద్దుల అంశం | రెవెన్యూ ఖర్చులు 2024-25 బడ్జెట్ లో అంచనా విలువలు | రెవెన్యూ ఖర్చులు అంచనాలు తగ్గించి సవరించవలసిన అంచనాలు | మొత్తం బడ్జెట్ అంచనాలు విలువలు 2024-25 |
|---|---|---|---|---|---|
| 01 | 14 | కన్సల్టెంట్ రెమ్యూనరేషన్ ఖర్చులు | 3,37,10,000 | 1,00,00,000 | 2,37,10,000 |
| 02 | 17 | అద్దె వాహనములు ఛార్జీ | 10,04,00,000 | 5,00,00,000 | 5,04,00,000 |
| 03 | 17 | ప్రకటనలు, ప్రచార ఖర్చులు | 5,00,00,000 | 1,00,00,000 | 4,00,00,000 |
| 04 | 18 | శిక్షణ మరియు అవగాహన కొరకు టూర్లు కార్పోరేటర్లు / UCD / గార్డినర్లు | 82,00,000 | 50,00,000 | 32,00,000 |
| మొత్తం తగ్గించి సవరించిన అంచనాలు: | | | | 7,50,00,000 | |

పై తెల్పిన విధంగా రెవెన్యూ ఖర్చులు 2024-25 బడ్జెట్ అంచనాలు సవరించవలసినదిగా తీర్మానించడమైనది. పై "డిసెంట్ నోట్" తీర్మానము నందు రికార్డు చేయవలసినదిగా కోరుచున్నాను.

**సవరించవలసిన క్యాపిటల్ ఖర్చులు అంచనా విలువలు 2024-25**

| వ. నెం. | పేజీ నెం. | ప్రతిపాదన పద్దుల అంశం క్యాపిటల్ ఖర్చులు | క్యాపిటల్ ఖర్చులు 2024-25 బడ్జెట్ లో అంచనా విలువలు | సవరించి పెంచవలసిన క్యాపిటల్ ఖర్చులు బడ్జెట్ అంచనాలు | మొత్తం బడ్జెట్ అంచనాలు విలువలు 2024-25 |
|---|---|---|---|---|---|
| 01 | 36 | ఆసుపత్రుల ఎక్విప్మెంట్ | 5,00,000 | 10,00,000 | 15,00,000 |
| 02 | 37 | కార్పోరేటర్ల డివిజన్ అభివృద్ధి కొరకు | 19,20,00,000 | 12,80,00,000 | 32,00,00,000 |
| 03 | 39 | కొండ ప్రాంత అభివృద్ధి | 5,00,00,000 | 2,00,00,000 | 7,00,00,000 |
| 04 | 43 | మహిళా వికాస కేంద్రాలు | 10,00,000 | 10,00,000 | 20,00,000 |
| మొత్తం పెంచవలసిన క్యాపిటల్ ఖర్చులు అంచనాలు: | | | | 15,00,00,000 | |

క్యాపిటల్ ఖర్చులు 2024-25 బడ్జెట్ అంచనాలు పద్దులు (పేజీ నెం.37 నందు) క్యాపిటల్ ఖర్చులు "ఇతర పనులు" పద్దు అంచనాలకు కేటాయించినది: రూ.17,00,00,000/-

అంచనా విలువలు నుండి పైన పేర్కొన్న సవరించి అదనంగా పెంచిన క్యాపిటల్ ఖర్చులు బడ్జెట్ అంచనాలకు జమ చేయవలసినది: రూ.15,00,00,000/-

పైన తెల్పిన రెవెన్యూ ఖర్చులు & క్యాపిటల్ ఖర్చులు బడ్జెట్ అంచనాలు 2024-25 నందు అంచనాలు సవరించవలసినదిగా తీర్మానించడమైనది.

పై డిసెంట్ నోట్ అంశమును బడ్జెట్ కౌన్సిల్ తీర్మానము నెం.1/548 నందు రికార్డు చేయవలసినదిగా కోరుచున్నాను.

**పై "డిసెంట్ నోటు"ను రికార్డు చేయటమైనది.**

**<u>డిసెంట్ నోటు – 2:</u>**

కౌన్సిల్ ప్రతిపాదన అంశం 1/548 నందు స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ నిర్మాణ పథకమునకు కేటాయించిన నిధులు ఖర్చు చేసినది పోగా మిగిలిన రూ.289.04 కోట్లు నిధులు 2024-25 బడ్జెట్ క్యాపిటల్ ఆదాయాలు పద్దు నందు పొందుపరచి క్యాపిటల్ ఖర్చులు పద్దుగా కూడా అంచనాలు రూపొందించి రికార్డు చేయాలని తీర్మానించడమైనది.

- ❖ విజయవాడ నగరంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ నిర్మాణ పథకంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.460 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటా 1.04 కోట్లు పెరసి మొత్తం రూ.461.04 కోట్లు మంజూరు చేయబడినవి.
- ❖ గడచిన 3 సం.ల కాలములో రూ.172 కోట్ల రూపాయలు విలువ కలిగిన డ్రెయిన్స్ నిర్మాణ పనులు మాత్రమే పూర్తి చేయబడినవి. నేటికి రూ.289.04 కోట్ల నిధులు విజయవాడ నగరపాలక సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి జమ కావాల్సి ఉన్నది.
- ❖ నేడు జరుగుచున్న విజయవాడ నగరపాలక సంస్థ 2024-25 బడ్జెట్ అంచనాలు నందు స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ నిర్మాణ పథకము పద్దు అంచనాలు పొందుపరచబడలేదు.

విజయవాడ నగరంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ నిర్మాణ పథకమును పూర్తి చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.289.04 కోట్ల బకాయి నిధులు నగరపాలక సంస్థకు జమ అవునట్లు రాబట్టుటకు నగరపాలక సంస్థ 2024-25 బడ్జెట్ క్యాపిటల్ ఆదాయములు, క్యాపిటల్ ఖర్చులు బడ్జెట్ అంచనాలు యందు పొందుపరచి ఆ నిధులు ద్వారా స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ నిర్మాణ పథకమును పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

పై పేర్కొన్న డిసెంట్ నోట్ అంశమును కౌన్సిల్ ప్రతిపాదన 1/548 ఆ ప్రతిపాదిత అంశం కౌన్సిల్ తీర్మానం రికార్డ్సు నందు రికార్డు చేయవలసినదిగా కోరుచున్నాను.

**పై "డిసెంట్ నోటు"ను రికార్డు చేయటమైనది.**

**<u>డిసెంట్ నోటు – 3:</u>**

1/548 కౌన్సిల్ ప్రతిపాదన అంశం విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ అంచనాలు 2024-25 రివైజ్డు బడ్జెట్ అంచనాలు 2023-24 నందు పేర్కొన్న ఈ క్రింది అంశాలు వలన నగర ప్రజలపై ఆర్ధిక భారాలు పడుటకు అవకాశం ఏర్పడుచున్నది. కావున ప్రజలపై ఆర్ధిక భారాలు లేని విధంగా ఈ క్రింద పేర్కొన్న అంశాలకు డిసెంట్ నోటును ఆమోదించుచూ తీర్మానించడమైనది.

1) గృహములు మరియు వ్యాపార సంస్థలు నుండి చెత్త సేకరణ ద్వారా వచ్చు ఆదాయం పద్దును రద్దు చేయవలసినదిగా తీర్మానించడమైనది.
2) నగరంలో తెల్ల రేషన్ కార్డు కల్గి ఉన్న పేద కుటుంబాలకు మంచినీరు ఉచితముగా సప్లయి చేయవలసినదిగా తీర్మానించడమైనది.
3) నగరంలో 200 చ. గజాల స్థలంలో నివాస గృహాలు కల్గిన వారి ఆస్థిపన్ను క్యాపిటల్ విలువ ఆధారంగా వసూలు చేయు విధానమును రద్దుపరచవలసినదిగా తీర్మానించడమైనది.

**పై "డిసెంట్ నోటు"ను రికార్డు చేయటమైనది.**

**<u>పై అంశము నందు శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "సవరణ తీర్మానము" ను ప్రవేశపెట్టగా శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు మరియు శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు బలపరచినారు:</u>**

కౌన్సిల్ అంశం 1/548 నందు విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ అంచనాలు 2024-25 రివైజ్డు బడ్జెట్ అంచనాలు 2023-24 నందు పేర్కొన్న ఈ క్రింది అంశాలు వలన నగర ప్రజలపై ఆర్ధిక భారాలు పడుటకు అవకాశం ఏర్పడుచున్నది. కావున ప్రజలపై ఆర్ధిక భారాలు లేని విధంగా ఈ క్రింద పేర్కొన్న అంశాలపై సవరణ తీర్మానం ఆమోదించుచూ తీర్మానించడమైనది.

1) పేజీ నెం.9 గృహములు మరియు వ్యాపార సంస్థలు నుండి చెత్త సేకరణ ద్వారా వచ్చు ఆదాయం పద్దును రద్దు చేయవలసినదిగా తీర్మానించడమైనది.
2) నగరంలో తెల్లరేషన్ కార్డు కల్గి ఉన్న పేద కుటుంబాలకు మంచినీరు ఉచితంగా సప్లయి చేయవలసినదిగా తీర్మానించడమైనది.
3) నగరంలో 200 చ. గజాలు స్థలంలో నివాస గృహాలు కల్గిన వారి ఆస్థిపన్ను క్యాపిటల్ విలువ ఆధారంగా వసూలు చేయు ఆస్థిపన్నును రద్దుపరచవలసినదిగా తీర్మానించడమైనది.

**పై సవరణ తీర్మానము ఆమోదింపబడలేదు.**

**పై అంశము నందు శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "సవరణ తీర్మానము"ను ప్రవేశపెట్టగా శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు, శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారు, శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు, శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు, శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు మరియు శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారు బలపరచినారు:**

కౌన్సిల్ అంశం 1/548 ప్రకారం రెవెన్యూ ఆదాయముల పెంపుదలలో భాగముగా ఈ బడ్జెట్ లో ప్రజలకు పెనుభారంగా ఉన్నటువంటి ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, UGD Tax లు పెంపు విధముగా బడ్జెట్ ఆస్థిపన్ను ద్వారా 40 కోట్లు, చెత్త పన్ను ద్వారా 6 కోట్లు, నీటి పన్ను ద్వారా 6 కోట్లు UGD ద్వారా 5 కోట్లు పెంచుతూ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలని కోరుతూ ఈ బడ్జెట్ అంచనాలు ప్రజలకు అనుకూలంగా ఉండేలా సవరణ తీర్మానం పెడుతున్నాము. ఆమోదించవలసినదిగా కోరుతున్నాము.

**పై సవరణ తీర్మానము ఆమోదింపబడలేదు.**

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.2-10 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.